తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
27 జనవరి 2025
పేజీలు : 08
Follow :




# వక్ఫ్ స్థలం... అక్రమార్కుల ఫలం

## బోడుప్పల్‌లో 40 కోట్ల విలువైన భూములకు ఎగనామం

### వక్ఫ్ ఇన్‌స్పెక్టర్, సబ్ రిజిస్ట్రార్ కనుసన్నల్లో రిజిస్ట్రేషన్?

- సర్వే నెంబర్ 69లో ఇప్పటికే నిర్మాణాల ప్రక్రియ షురూ..
- స్థానిక మాజీ ప్రజాప్రతినిధి అండదండలతో వ్యవహారం
- గెజిట్ నెంబర్లు మార్చి.. కోర్టు ఆర్డర్‌తో అధికారులను ఏమార్చి
- కలెక్టర్, రెవెన్యూ, కమిషనర్‌కు చేసిన ఫిర్యాదు బుట్టదాఖలు



*బోడుప్పల్ పరిధిలోని సర్వే నెంబర్ 69లో నిషేధిత భూములున్న విషయం అందరికీ తెలిసిందే. అందులో రెండెకరాల భూమి వక్ఫ్ బోర్డు కింద చూపెడుతుండగా కొన్ని నెలల క్రితం నిర్మాణాలు ప్రారంభం కావడం ఒక్కసారిగా చర్చనీయాంశమైంది.*



మిగతా మెయిన్‌లో

'వడ్డించేవాడు మనోడే..' అన్నట్టుగా ఉంది భూ అక్రమార్కుల బాగోతం..! అధికారులే అన్ని సలహాలూ సూచనలూ అందిస్తుండగా ఇక 'దండుకోవడానికి' అడ్డూఆపూ ఎవరూ..? అది ఎలాంటి వ్యవహారమైనా, ఏ బాగోతమైనా ఇక అడ్డుకునేదెవరూ..!? ఔను.. బోడుప్పల్‌లో భూమాఫియాకు తెరదీసిన కొందరు ఈ ఫార్ములానే ఫాలో అవుతున్నారు. అధికారులను ప్రసన్నం చేసుకుని కోట్ల రూపాయల స్థలాలు కనుమరుగు చేసేందుకు కంకణం కట్టుకున్నారు. ఉన్నతాధికారులను సైతం ఏమారుస్తున్న సదరు అధికారులు.. అక్రమార్కులకు అన్నివిధాలా సహాయసహకారాలు అందిస్తున్నారు. పత్రాలు, సర్వే నెంబర్లు, కోర్టు నిబంధనలు.. మరేదైనా.. ఎలాంటి జంకూబొంకూ లేకుండా మార్చేస్తున్నారు. వాటి ఆధారంగా విలువైన వక్ఫ్ భూములను కొల్లగొటేందుకు పూనుకున్నారు. తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ఎకరాలకెరాలే మాయం చేస్తున్న ఉదంతాలు తెలుసుకోవాలంటే సర్వే నెంబర్ 69కు వెళ్లాల్సిందే..!!

"మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా తెలంగాణ సాగుతోంది. ప్రజాప్రభుత్వం ఇటీవలే రైజింగ్ తెలంగాణ డాక్యుమెంట్ ఆవిష్కరించింది. రైజింగ్ తెలంగాణ-2047లో సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుంది. హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ ఉంది. మూడు కీలక రంగాలకు ప్రత్యేకమైన 3 జోన్లను ఏర్పాటు చేస్తోంది"- జిష్ణుదేవ్ వర్మ, గవర్నర్

# అభివృద్ధిలో తెలంగాణ రైజింగ్

ఫ్యూచర్ సిటీదే ఫ్యూచర్

## మూడు ఎకనమిక్ జోన్లుగా రాష్ట్ర విభజన

- తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్‌తో పెరిగిన ఇమేజ్
- మేడారం అభివృద్ధి కోసం రూ.251కోట్లు కేటాయింపు
- 26 లక్షల మంది రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ
- ధాన్యానికి బోనస్‌గా రైతులకు రూ.1,780కోట్లు అందచేత
- గణతంత్ర దినోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



మెయిన్‌లో

# సైబరాబాద్‌లో వైభవంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- సిపి డాక్టర్ ఎం. రమేష్ జాతీయ పతాక ఆవిష్కరణ
- ఉత్కృష్ట సేవలకు ప్రత్యేక సన్మానాలు
- స్వాతంత్ర్య సమరయోధులు, అంబేద్కర్‌ను స్మరించుకున్నారు

లోపలి పేజీలో




# దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకుందాం

- ప్రతి పౌరుడికి రాజ్యాంగ విలువలు తెలియాలి
- పోలీసులు ప్రజా స్నేహపూర్వకంగా విధులు నిర్వర్తించాలి
- స్నేహ మెహ్రా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



లోపలి పేజీలో

## తహశీల్దార్ కార్యాలయంలో మిన్నంటిన గణతంత్ర వేడుకలు

### రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలి కొందుర్గు తహశీల్దార్ అజాం అలీ



**కొందుర్గు (జనంసాక్షి):** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మార్వో (తహసీల్దార్) జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మార్వో మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగమే దిక్సూచి అని కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందాలని, ఆ దిశగా రెవెన్యూ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

**ముగిసిన వేడుకలు:**

ఈ వేడుకల్లో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జైభారత్.. జైహింద్ నినాదాలతో కార్యాలయ ప్రాంగణం మారుమోగింది.

## నాచారంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నాచారం (జనంసాక్షి)** : నాచారం డివిజన్, హెచ్.ఎం.టి డివిజన్ కాంగ్రెస్ పార్టీ గద్ద క్రాంతి కిషోర్ ఆధ్వర్యం లో మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి జెండాను ఎగురవేయడం జరిగింది. అనంతరం తుంగ తిరుపతి మాట్లాడుతు ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తితో, ప్రజల అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగుదాం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ గుంటక కృష్ణా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నూతలకంటి రాజు, ప్రెసిడెంట్ బండారం శ్రీకాంత్ గౌడ్ ,జనరల్ సెక్రటరీ మహేష్ యాదవ్ ,ఆలయ కమిటీ చైర్మన్ మెతుకు శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొల్లం నరేష్,జనరల్ సెక్రటరీ చిలుక నరేష్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ షాహిద్,ఆలయ కమిటీ సభ్యులు,కృష్ణ యాదవ్ బలరాజ్,రాకేష్,బండారి రఘు,వెంకట్ రెడ్డి,అశోక్, రావి యాదవ్, గుంటక శేఖర్ రెడ్డి,శంకర్ గౌడ్ నారాయణ రెడ్డి, రాజశేఖర్,అబ్రహం,చందు లాల్, ఖయ్యాం, మహిళలు భారతమ్మ, లీలావతి పటేల్,నవాజ్ బేగం, మున్నీర్ మధు గౌడ్,శ్రవణ్ గౌడ్,సూర్య యాదవ్, రహీమ్ ఖాన్, పాల్గొన్నారు.

## ఐటీసీ మాస్టర్ చెఫ్ ఫ్రోజెన్ రొయ్యలు, మసాలా విడుదల

**ఖైరతాబాద్, జనవరి 26 (జనంసాక్షి)** : ఆహారంలో విశ్వసనీయ బ్రాండ్లలో ఒకటైన ఐటీసీ మాస్టర్ చెఫ్, జ్యూసి, ఫ్లేవర్‌ఫుల్ అల్పాహారాన్ని కోరుకునే మత్స్య ప్రియుల కోసం పిరి పిరీ ప్రాన్స్ ను విడుద ల చేసినట్లు ఐటిసి లిమిటెడ్ ఫ్రోజెన్ అండ్ ఫ్రెష్ ఫుడ్స్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ అషు ఫేకీ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ విని యోగదారులు రొయ్యలను ఇష్టపడతారని, కానీ వాటిని తయారు చేయడం సంక్లిష్టంగా ఉందని భావించి, వాటిని ఇంట్లో వండకుండా ఐటీసీ మాస్ట ర్ చెఫ్ పిరి పిరీ ప్రాన్స్ ను అందుబాటులోకి తీసు కువచ్చినట్టు చెప్పారు. దీనిని సులభంగా ఉపయో గించగల మసాలా మిక్స్ సాచెటలను అందించడం ద్వారా రొయ్యలకు జోడించవచ్చు అన్నారు. నిమి షాల్లో రుచికరమైన, రెస్టారెంట్ స్టైల్ రొయ్యల స్నాక్ ను రూపొందించవచ్చు అని చెప్పారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్,జనవరి26(జనంసాక్షి):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మైలార్ దేవ్‌పల్లి కాటేదాన్ ఆటో స్టాండ్, దుర్గా నగర్ చౌరస్తా, బుద్వేల్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్థానికులు, ప్రజా ప్రతినిధులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. కాటేదాన్ బీజేపీ కార్యాలయం వద్ద కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కిస్మత్పూర్ 122వ డివిజన్‌లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరడు శేఖర్ ముదిరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఉప్పర్పల్లి ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టీఆర్ఎస్ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిహెచ్ఎంసి 123 డివిజన్ లో మాజీ డిప్యూటీ మేయర్ పి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ గీతాన్ని ఆవిష్కరించారు. మణికొండలోని ది సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అధ్యక్షులు సీతారాం దూళిపాల, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, షేక్ అరీఫ్, మాజీ కౌన్సిలర్ నవీన్‌లు స్థానిక కాలనీవాసులతో కలిసి వెంకటేశ్వర కాలనీ నుంచి వైఎస్ఆర్ కాలనీ లింక్ రోడ్డు వరకు మొక్కలు నాటి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మణికొండ ఆర్కే సర్కిల్, కేపీఆర్ కాలనీలలో జరిగిన వేడుకల్లో మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మైలార్ దేవ్‌పల్లి ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద బీజేపీ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. నార్సింగ్ సర్కిల్ ఖానాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ ఆర్. నరసింహ నేతృత్వంలో స్వామి



వివేకానంద యూత్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, యువకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అత్తాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వనం శ్రీరామ్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోకాపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మాజీ కౌన్సిలర్ శివా రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మాజీ వైస్ చైర్మన్ గోపాల విజయబాబు పాల్గొని జాతీయ గీతాలాపన చేశారు. అల్కాపూర్ ప్రాంతంలో అతర్వ అధ్యక్షుడు వంశీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## పెద్ద అంబర్పేట్‌లో ఘనంగా 77వ భారత గణతంత్ర దినోత్సవం



**అబ్దుల్లాపూర్మెట్, జనవరి 26(జనంసాక్షి):** సోమవారం ఉదయం 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, సర్కిల్-11 పెద్ద అంబర్పేట్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో పాటు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ వేడుకల్లో మాజీ వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పసుల రాజేందర్, సిద్ధెంకి కృష్ణా రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి. ఖలీమ్ పాల్గొని జాతీయ పతాకానికి ఘన నివాళులు అర్పించారు. అలాగే డిప్యూటీ కమిషనర్ కార్యాలయ సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### శివరాంనగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వికారాబాద్ జనవరి 26, (జనంసాక్షి):** వికారాబాద్ మున్సిపాలిటీ 32 వార్డు శివరాం నగర్ కాలనీలో స్థానిక మాజీ కౌన్సిలర్ యం.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ కార్యాలయం వద్ద 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని మహనీయులు మన భారతదేశానికి అందించారని, రాజ్యాంగం వల్లే ఈరోజు దేశంలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సుభిక్షంగా జీవిస్తున్నారన్నారు, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని కాలనీ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాంనగర్ కాలనీ పెద్దలు జమాలోద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, షరీఫ్, ప్రభాకర్, రాజయ్య స్వామి, జానీ, రాజు, అలీం ,మొగులయ్య, రవి, సోయల్, లక్ష్మయ్య, గౌస్, షేఖమద్, నర్సింలు, మహమూద్, అమర్, రహీం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేసిన రుమ్మ యాదగిరి



**వికారాబాద్ జనవరి 26, (జనంసాక్షి):** ధారూర్ మండల పరిధిలోని అల్లపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో సోమవారంనాడు భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, అల్లపూర్ మాజీ సర్పంచ్ రుమ్మ జయమ్మ కుమారుడు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రుమ్మ యాదగిరి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేసి, విద్యార్థులకు, గ్రామస్తులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత రాజ్యాంగం చాలా ప్రాముఖ్యమైనదని రాజ్యాంగఫలాలు అందరికీ సమానంగా అందాలని, ప్రతి ఒక్క భారత రాజ్యాంగానికి లోబడి మహనీయులు అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### గణతంత్ర దినోత్సవం సందర్భంగా మణికొండ జెడ్పీ పాఠశాలలో టై--బెల్టుల పంపిణీ

**రాజేంద్రనగర్,జనవరి26(జనంసాక్షి):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నార్సింగ్ సర్కిల్ పరిధిలోని మణికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్వి అధ్యక్షులు అజయ్ కుమార్ పాఠశాలలోని విద్యార్థులకు సుమారు 20 వేల రూపాయల విలువైన టై--బెల్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు పట్లోళ్ల రూపా రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





గణతంత్ర దినోత్సవం సందర్భంగా 188 డివిజన్లోని నేరేడ్మెట్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు జండా ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.



నిజాంపేట్ (జనంసాక్షి): మేడ్చల్ జిల్లా గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా కార్యాలయ ఆవరణలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా దుండిగల్ సర్కిల్ ఆఫీస్ నందు డిప్యూటీ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ , జాతీయ జెండాను ఎగరవేసినారు. ఈ కార్యక్రమంలో గండి మైసమ్మ ఎమ్మార్వో ఎన్ రాజేశ్వర్ రెడ్డి, ఏఎంసి బి లక్ష్మణ్, ఏసిపి శ్రీనివాసు, డిఈ బాలమురళి,ఏఈ సురేంద్రనాయక్, అశోక్ కుమార్, వార్డ్ ఆఫీసర్స్ మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.



జనవరి 26 భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో మువ్వన్నెల జాతీయ పతాకంను ఆవిష్కరించిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు,అధికారులు, సిబ్బంది,వర్తకులు.



మండల కేంద్రమైన కొందుర్గులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో ఉన్న శివాజీ విగ్రహం వద్ద ఈ ఉత్సవాలను నిర్వహించారు.



కాకతీయనగర్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



దమ్మాయిగూడ జనవరి 26: (జనంసాక్షి): సిద్దార్థ నగర్‌లోని సాయి సిద్దార్థ హై స్కూలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు డైరెక్టర్ కల్లూరి సత్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.



కొడంగల్, (జనంసాక్షి): కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవము నిర్వహించారు.



శామీర్‌పేట దివ్యజ్యోతి హై స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆటపాటలతో అలరించిన చిన్నారులు



కుత్బుల్లాపూర్ (జనంసాక్షి): గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలలో వేడుకను ఘనంగా నిర్వహించారు. రాజకీయాలకతీతంగా ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, వివిధ కాలనీల కమిటీల సభ్యులు గణతంత్ర వేడుకల్లో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు.



శేరిలింగంపల్లి, (జనంసాక్షి) : శేరిలింగంపల్లి జోన్ కార్యాలయం ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి.జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడే నేతృత్వంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు శేరిలింగంపల్లి జోన్ పరిధి నుండి ప్రజా ప్రతినిధులు, సామాజికవేత్తలు, ఇతర వర్గాల ప్రతినిధులు భారీగా హాజరై వేడుకలలో పాల్గొన్నారు.



తలకొండపల్లి (జనంసాక్షి): తలకొండపల్లి మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.



నిజాంపేట్ జనవరి 26( జనంసాక్షి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ 295 డివిజన్ డబల్ బెడ్రూం సముదాయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్లు జక్కుల శ్రీనివాస్, శంకర్ నాయక్, బీఆర్ఎస్ దుండిగల్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ నల్తూరి కృష్ణ, ప్యాక్స్ డైరెక్టర్లు జీతయ్య, ఈ శ్రీనివాస్, నాయకులు సగ్గిడి శ్రీనివాస్ నర్సింగ్ గౌడ్, శ్రీధర్, గణేష్, పాల్గొన్నారు.



వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో ని పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలోని శారదా విద్యా మందిర్ పాఠశాల ఆవరణలో" గణతంత్ర దినోత్సవాన్ని అంతర్జాతీయ పర్యావరణ విద్యా దినోత్సవం "పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మొయినాబాద్ మండల, మున్సిపల్ పరిధిలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం






**కేశంపేట, జనవరి 26 (జనంసాక్షి) :** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు , ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఆవరణలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో రవి చంద్ర కుమార్ రెడ్డి , పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ నరహరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల ఆవరణలో సర్పంచులు జెండాను ఎగురవేశారు. కొత్తపేట గ్రామంలో సర్పంచ్ పట్లూరి హైమావతి జగదీశ్వర్, తొమ్మిది రేకుల లో సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి, భోధునం పల్లి లో సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్ , అల్వాలలో సర్పంచ్ లంకాల సురేష్ రెడ్డి, పుట్టోని గుడాలో సర్పంచ్ కాట్రవత్ చప్లి భాస్కర్ నాయక్, పాటిగడ్డలో సర్పంచ్ శ్యామల అఖిల్ రెడ్డి, దత్తాయపల్లిలో సర్పంచ్ మామిడిపల్లి భాస్కర్, దేవుని గూడి తండాలో సర్పంచ్ సుజాత హనుమంతు నాయక్, మంగళగూడా లో సర్పంచ్ కొట్టం నరేందర్ రెడ్డి, లింగంధన లో సర్పంచ్ నాగిళ్ల వెంకట్, వేముల సర్పంచ్ పల్లెమోని సువర్ణ నర్సింలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కొత్తపేట గ్రామంలో ఆర్వి స్కూల్ లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

## రాజేంద్రనగర్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్,జనవరి26(జనంసాక్షి):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఎన్ఐఆర్డిపి చేౌరాస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోశామహల్-- గోల్కొండ ప్రభారి వై. శ్రీధర్ జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం దళిత సంఘాల నాయకులతో కలిసి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం, కార్యాచరణను వివరించే "భారత్ భాగ్య విధాత బాబాసాహెబ్" పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పంబల రాజు, సంజీవ్ మంత్రి శేఖర్, రవి పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు గుంజ బాబు రావు, యాదగిరి, రవి, కిరణ్, మురళి, గుడిసె యాదగిరి, జేగన్ పెంటయ్య, భాస్కర్, గాజుల రవి, రమణ, బండారు బాలకృష్ణ, శివ నాగుల స్వామి, లక్ష్మీనారాయణ, శేషి, డివిజన్ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఇ. వేణుగోపాల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆరోగ్యానికి క్రీడలు ఎంతో తోదపడతాయి

**కనక మామిడి సర్పంచ్ శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి..**

**నాలుగు రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ క్రీడలు ముగింపు..**

**మొయినాబాద్ జనవరి26 (జనంసాక్షి):** క్రీడలు ఆడడం వలన మానవుని ఆరోగ్యానికి శరీరధారుఢ్యాన్ని కలిగిస్తాయని కన్కమామిడి సర్పంచ్ శ్రీదివ్య మురళీధర్ రెడ్డి అన్నారు గత మూడు రోజులుగా మైనా బాద్ మండలంలోని కనిక మామిడి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ను మల్లారెడ్డి గారి జంగారెడ్డి జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ను ఆయన కుమారుడు మల్లారెడ్డి గారి రవీందర్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ను ఎంజీఆర్ క్రికెట్ గ్రౌండ్లో నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో గల క్రికెట్ క్రీడాకారులు పాల్గొని క్రీడలను ఆడుతున్నారు చివరి రోజు సోమవారము ముయ్యడంతో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనకమామిడి గ్రామ సర్పంచ్ శ్రీదివ్య మురళీధర్ రెడ్డి మల్ రెడ్డి గారి రవీందర్ రెడ్డి ఇల్లు పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు వారు మాట్లాడుతూ అని తెలిపారు క్రీడలు ఆడడం వలన పోటీలలో పాల్గొని పలు గ్రామాల యువకులు క్రీడాకారులు పాల్గొని స్నేహ సంబంధాలు సంబంధాలు పెంపొందించుకోవడమే కాకుండా తమ క్రీడల్లో ప్రతిభను




కనబడుచుకుంటారని గెలుపు ఓటములను సమానంగా తీసుకుని మళ్లీ గెలుపు కోసం కృషి చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పట్లలో జనార్దన్ రెడ్డి ఆయా గ్రామాల నాయకులు యువకులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న విద్యుత్ అధికారులు



**మహేశ్వరం,జనవరి26(జనంసాక్షి):** భారత్ ఫ్యూచర్ సిటీలో ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసినందుకు సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా రాజేంద్రనగర్ సూపరిటెండింగ్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్, కందుకూరు డివిజనల్ ఇంజనీర్ గోపాల కృష్ణ, డివిజనల్ ఇంజనీర్ భాస్కర్ రావు, మామిడిపల్లి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శంకర్,కందుకూరు అసిస్టెంట్ ఇంజనీర్ వేణుగోపాల్ రెడ్డి ప్రశంస పత్రాలను అందుకున్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంస పత్రం రావడంతో తమపై బాధ్యత మరింత పెరిగిందన్నారు.

## ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో అభినందనీయం



**నిజాంపేట్ డిసెంబర్ 26 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచు పల్లి పరిధిలోని రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఉ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, వేల్యూ మెడ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై క్యాంపును ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు మంచి వైద్య సేవలు పొందేలా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొలన్ జీవన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్ సంఘ అధ్యక్షులు నవీన్,సురేష్, విద్య సాగర్, శ్రవణ్, ఫణింద్ర, వినయ్, రవీందర్, కిరణ్ వైద్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో చౌదర్పల్లి జట్టుపై బొంరాస్ పేట జట్టు గెలుపు

ట్రోఫీలు,పతకాలు అందజేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి

**బొంరాస్ పేట, జనవరి 26 (జనంసాక్షి):** గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో చౌదర్పల్లి జట్టుపై గెలుపొందిన బొంరాస్ పేట జట్టుకు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్,స్థానిక సర్పంచ్ వీరేశలింగం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ తో కలిసి ట్రోఫీలు,పతకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామకృష్ణ గౌడ్,వసీం,అనిల్ పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు కొనసాగించాలి

**మాజీ పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి**



**చేవెళ్ల, జనవరి 26 (జనంసాక్షి):** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును కొనసాగించాలని ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోన ప్రతాపరెడ్డి అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ చేవెళ్ల మండలం మూడిమ్యాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...గాంధీ పేరును తొలగించే ప్రయత్నం దురుద్దేశపూరితమని, నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలకు సిద్ధమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌడిచర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, ఉప సర్పంచ్ గోనె జంగారెడ్డి, గోనె శ్రీనివాస్ రెడ్డి, ముడిమ్యాల గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యత సమగ్రతను కాపాడుకుందాం

- ప్రతి పౌరుడికి రాజ్యాంగ విలువలు తెలియాలి
- వికారాబాద్ ఎస్పీ స్నేహ మేహ్రా



**వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి 26 (జనం సాక్షి):** గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆవిష్కరించారు. జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించి, పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాతలకు నివాళులు అర్పించి, భారత రాజ్యాంగ విలువల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛలను కల్పించిందని, అలాగే బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాలను నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాంగ ఆత్మతో పాటు ప్రజాస్వామ్య విలువలే భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టాయని ఆమె పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాలను కాపాడటం ప్రతి పౌరుడి సామూహిక బాధ్యత అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్న ఆమె, పోలీస్ అధికారులు క్రమశిక్షణ, అంకితభావం మరియు మానవీయ దృక్పథంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని పరిష్కరించే ప్రజా స్నేహపూర్వక పోలీసింగ్ ద్వారా ప్రజల విశ్వాసం మరింత బలపడుతుందని ఆమె తెలిపారు. అలాగే నేర నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, మహిళలు మరియు పిల్లల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన వంటి అంశాల్లో పోలీసులు మరింత చురుకుగా పనిచేయాలని ఆమె సూచించారు. శాంతియుత, స్నేహ పూర్వక సమాజ నిర్మాణానికి పోలీసులు మరియు ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. వేడుకల ముగింపులో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు నాయక్, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఎస్‌బీఐ వెంకటపతి రాజు, ఆర్ఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.




## శ్రీ చైతన్య స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**బోడుప్పల్-జనంసాక్షి :** ఉప్పల్ డిపో, బోడుప్పల్‌లోని శ్రీ చైతన్య ఈ-టెక్నో స్కూల్, శ్రీ చైతన్య ప్రైమ్ స్కూల్, శ్రీ చైతన్య ఒలింపియాడ్ స్కూల్‌లు 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా, దేశభక్తి వాతావరణంలో జరుపుకున్నాయి. ఈ వేడుకలను ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సామ శోభారాణి, డైరెక్టర్ సామ అభిషేక్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, ఐక్యత, క్రమశిక్షణ మరియు జాతీయ విలువల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు దేశభక్తి నృత్యాలు, గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతపై పాటాలు మరియు ప్రసంగాలు, కరాటే ప్రదర్శనలుతో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను, ఆత్మవిశ్వాసాన్ని మరియు దేశభక్తిని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీ సామ అశోక్ రెడ్డి 2024-2025 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి టాపర్లను ఘనంగా సత్కరించారు. వారి కృషి, అంకితభావాన్ని ప్రశంసిస్తూ, ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశ గౌరవం, గర్వంతో ముగిసి, అందరిలోనూ ప్రేరణను నింపాయి.

## మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో



భారత 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం నాడు మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డేమా ను సుందర్ జాతీయ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చిర్ర శ్రీధర్ రెడ్డి, సుందర్ లు మాట్లాడుతూ భారత రాజ్యంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యంగామని భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు సమాజిక న్యాయం జరుగుతుందని రాజ్యంగా ఫలాలు అన్ని వర్గాలకు అందేలా మీడియా పాత్ర ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు కల్కూరి ఎల్లయ్య, కోశాధికారి మారాటి మల్లేష్ ,సంయుక్త కార్యదర్శులు చిన్నం మధు ,నీరుడు అంజన్ , కార్యవర్గ సభ్యులు బుషా గణేష్ ,శేరి కరుణాకర్ రెడ్డి ,సభ్యులు సీహెచ్ రవి కుమార్ ,కొండకింద సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

# మక్దూమ్స్ బిగ్ మాల్‌లో 'మహిబ్' లాంజ్ ప్రారంభం



**హైదరాబాద్, జనవరి 26 (జనం సాక్షి):** చార్మినార్ రోడ్డులో ఉన్న మక్దూమ్స్ బిగ్ మాల్లో ఆధునికతను సంప్రదాయంతో మేళవిస్తూ మొఫ్సీ మక్దూమ్ రూపొందించిన 'మహిబ్' లాంజ్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి జనాబ్ ఎన్ ఎండీ ఫారూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మాల్ విశ్వసనీయతకు మారు పేరన్నారు. ఇది ఒక ఫ్యాషన్ గమ్యస్థానమన్నారు. 'మహిబ్' నిజంగా ప్రత్యేకమైనదన్నారు. ఈ బ్రాండ్ భారతదేశంలో వివిధ మాల్స్ లోనే కాకుండా అమెరికా, యూకేలో కూడా విస్తరించాలని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫ్యాషన్ ప్రేమికులు హైదరాబాద్ ప్రత్యేకమైన శైలి, సాంస్కృతిక వైభవాన్ని అనుభవించే అవకాశం కల్పించాలని కోరారు. మక్దూమ్స్ బిగ్ మాల్ వ్యవస్థాపకులు, చైర్మన్ మక్దూమ్ మొహియుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ ఈ లాంజ్లో ఫ్యాషన్, లైఫ్‌స్టైల్‌కు సంబంధించిన అన్నీ ఒకే చోట ఏర్పాటు చేశామన్నారు. మక్దూమ్స్ బిగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్ మొఫ్సీ మక్దూమ్ ఖాన్ మాట్లాడుతూ ఈ సిగ్నేచర్ విభాగంలో ఒకే చోట విస్తృతమైన దుస్తుల సమాహారాన్ని వినియోగదారులకు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా కార్పొరేటర్ జనాబ్ సయ్యద్ సోహైల్ ఖాద్రీ పాల్గొన్నారు.



## శ్రీశైల దేవస్థానంలో ముఖ్య అర్చకుడిగా మర్పల్లి గ్రామ వాసి..

**మర్పల్లి జనవరి 26 (జనం సాక్షి)**
ఆంధ్రప్రదేశ్లో ప్రసిద్ధి గాంచిన శ్రీశైల దేవస్థానంలో ముఖ్య అర్చకుడిగా వికారాబాద్ జిల్లా మర్పల్లి గ్రామానికి చెందిన మడపతి శివకుమార్ నియమితులయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలో శ్రీశైలంలో ఉద్యోగం సాధించిన శివకుమార్ స్వామి.. ఇటీవల ముఖ్య అర్చకుడిగా ప్రమోషన్ పొందారు. పదోన్నతి పొందిన సందర్భంగా మర్పల్లి గ్రామానికి చెందిన పలువురు సోమవారం శ్రీశైలంలోని ఆయన నివాసంలో సత్కరించారు. సన్మానించిన వారిలో నరేష్ సాగర్, బస్వరాజ్, మల్లికార్జున్ స్వామి, సాయి గణేష్ లు ఉన్నారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి మహా పుణ్యక్షేత్రంలో ముఖ్య అర్చకుడిగా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# గణతంత్ర ఫలాలు అందరికీ అందాలి

- అంబేద్కర్ రాజ్యాంగమే నిజమైన స్వాతంత్ర్యం
- అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ
- జనం సాక్షి 2026 క్యాలెండర్ ఆవిష్కరణ
- రాజ్యాంగ అక్షరాస్యత అవసరం: దివిటి ఆనందం





నవాబుపేట్, జనవరి 26: భారతదేశ చరిత్రలో రాజ్యాంగానికి ముందు, రాజ్యాంగం తర్వాత అని చెప్పుకోవాల్సిన చారిత్రక సత్యం ఉందని మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దివిటి ఆనందం తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించి, జనం సాక్షి 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన హిందూ వ్యవస్థలోని కుల వ్యవస్థ కారణంగా సామాజిక వ్యవస్థ నిట్టనిలువుగా చీలిపోయిందని, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక తారతమ్య భేదాలు ఉన్నాయని వివరించారు. మనుస్మృతి ప్రకారం 10% అగ్రవర్ణాలు మాత్రమే విద్య, అధికారం, సంపదను అనుభవించి మిగిలిన వారిని 2000 సంవత్సరాల పాటు అణచివేశారని పేర్కొన్నారు. ఈ సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి మహనీయుడు డా. అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ఏకైక మార్గమని, ఆయనే దేవుని వలె వచ్చిన మహానుభావుడని అన్నారు.

రాజ్యాంగ అమలు తర్వాత (1950 జనవరి 26 నుంచి) మెజార్టీ ప్రజలైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు నిజమైన స్వాతంత్ర్యం లభించిందని, గాంధీజీ స్వాతంత్ర్యం తెచ్చుకున్నా అధికారం అగ్రవర్ణాల చేతిలోనే ఉండిపోయిందని వివరించారు. అంబేద్కర్ రాజ్యాంగం మూలంగానే సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక పరివర్తన జరిగిందని తెలిపారు.

నేడు చైనా వంటి దేశాలు అభివృద్ధిలో ముందుంటే, గొప్ప రాజ్యాంగం ఉన్న భారతదేశం 75 ఏళ్ల తర్వాత కూడా కోట్లాది మందికి నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధి, ఇళ్లు, సాగు భూమి కల్పించలేకపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకుల అసమర్థత మూలంగానే దేశం మానవ అభివృద్ధి సూచికల్లో వెనుకబడుతోందని మండిపడ్డారు. రాజ్యాంగం గొప్పదైనా పాలకులు తాత్వికులు కాకపోతే రాజ్యాంగ లోపంగా కనిపిస్తుందని, పాలకులు తాత్వికులైతే రాజ్యాంగం లేకున్నా ప్రజల జీవనం గొప్పగా ఉంటుందని అంబేద్కర్ మాటను ఉదహరించారు.

అంబేద్కర్ రాజ్యాంగం రక్తపాతం లేకుండా శాంతియుతంగా సామాజిక విప్లవం తీసుకొస్తుందని చెప్పినట్లే దేశంలో రక్తపాతం లేకుండా ఉండటానికి పాలకులు రాజ్యాంగ అక్షరాస్యతను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రాజ్యాంగ అవగాహన లేకపోతే పౌరులు హక్కులు, విధులు తెలియక అవినీతి, నైతిక హీనతలు పెరుగుతాయని వివరించారు.

తెలంగాణలో దళిత్ శక్తి ప్రోగ్రాం, ధర్మ సమాజ్ పార్టీ ద్వారా విశారదన్ మహారాజ్ 7 ఏళ్లుగా రాజ్యాంగ అక్షరాస్యత వ్యాప్తి చేసిన చైతన్యం మూలంగానే బీసీ, ఎస్సీ, ఎస్టీలు తమ హక్కుల కోసం స్వశక్తితో ఉద్యమిస్తున్నారని, ఇది గమనార్హమని తెలిపారు. రాజ్యాంగ ఔన్నత్యాన్ని పాలకులు తక్కువ చేస్తున్నప్పటికీ రాజ్యాంగమే సర్వాధికారి అని, ప్రతి పౌరుడూ దానికి కృతజ్ఞుడై ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోలీస్ రామిరెడ్డి, తహసీల్దార్ బుచ్చయ్య, దళితరత్నం అవార్డు గ్రహీత శివరాజ్, మండల కోశాధికారి నింగి జాన్, బేగరి శ్యామ్ రావు, కావలి అంజయ్య, గేట్వనంపల్లి రత్నం, పరమానందం, రామచంద్రయ్య, రామకృష్ణ, జామ చంద్రం, దశరథ్, పులిమామిడి నరసింహులు, నర్సింలు, రాములు, దామోదర్, శివప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, ఈనాడు నర్సింలు, సాక్షి శివకుమార్, ఆంధ్రప్రభ రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో కనువిందు చేసినా బండ్ల బోనాలు



- ఎడవెల్లి గ్రామానికి చెందిన శాలివాహన సంఘం మహిళలు చిరుత బజానాతో ఆకట్టుకున్న దృశ్యం



**తలకొండపల్లి జనవరి 26 (జనంసాక్షి):** మండలంలోని చుక్కాపూర్ గ్రామ శివారు ప్రాంతంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సోమవారం యాదవ సోదరులు నిర్వహించిన బండ్ల బోనాల కార్యక్రమం చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ మాకం వీరేశలింగం,మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి యాదయ్యలు హాజరై ఎద్దుల జంటలకు ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరేశం మాట్లాడుతూ కళలను ఆకట్టుకునే విధంగా యాదవ సోదరులు ఎడ్లను రంగురంగుల పూలు మామిడి తోరణాలతో అలంకరణ చేసి దేవాలయం చుట్టూ ప్రదర్శనలు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. అదేవిధంగా ఎడవెల్లి గ్రామానికి చెందిన మహిళలు చిడతల బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వెంకటేశ్వర శర్మ,వార్డు సభ్యులు లావణ్య చంద్రకుమార్,శివ జ్యోతి శేఖర్,రాకేష్,విష్ణు,శ్రీధర్ రెడ్డి,గ్రామస్తులు మహేష్ రెడ్డి,నరేష్ రెడ్డి,కొండల్ రెడ్డి,పర్వతాలు యాదవ్,కోడుగంటి వెంకటయ్య,కడారి యాదయ్య,రామకృష్ణ,లక్ష్మం పతి,దేశం అశోక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో వైభవంగా గణతంత్ర వేడుకలు

- సిపి డాక్టర్ ఎం. రమేష్ జాతీయ జెండా ఎగురవేత
- స్వాతంత్ర్య సమరయోధులకు పూలమాలలు, జోహార్లు
- పోలీస్ పరేడ్‌లో గౌరవ వందనం స్వీకరణ



**శేరిలింగంపల్లి, జనవరి 26 (జనంసాక్షి):**దసైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పలువురు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు సమర్పించారు.

పోలీస్ పరేడ్ కార్యక్రమంలో సిపి పాల్గొని పోలీసు అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సమావేశంలో మాట్లాడు తూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్యానంతరం దేశ పరిపాలన సౌలభ్యం కోసం మేధావులు ఆలోచించిన తరుణంలో 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం తుది రూపం దిద్దుకొని, 1950 జనవరి 26న సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఆవిష్కృతమై త్రివర్ణ ధ్వజం రెపరెపలాడిందని అభివర్ణించారు.

నేడు భారతదేశం ప్రపంచ అగ్రరాజ్యంగా దూసుకెళుతోందంటే ఆ ఘనత భారత రాజ్యాంగానికే దక్కుతుందని, దాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ముసాయిదా కమిటీ సభ్యులకు ఆ గౌరవం దక్కుతుందన్నారు. నాటి సామాజిక స్థితిగతులు, ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేస్తూ వారి త్యాగాలను మరువకుండా దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సిపి పిలుపునిచ్చారు.

ఇందులో భాగంగా అతి ఉత్కృష్ట, ఉత్కృష్ట సేవా పథకాల్లో ప్రతిభ కనబరిచిన సైబరాబాద్ పోలీస్ సిబ్బందిని సిపి రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రపతి విశిష్ట సేవా పథకం పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డు పొందిన హెడ్ కానిస్టేబుల్ మర్రి వెంకట్ రెడ్డిని సిపి ప్రత్యేకంగా సన్మానించారు. అతి ఉత్కృష్ట పథకాలను సాధించిన నలుగురు, ఉత్కృష్ట పథకాలను సాధించిన 11 మంది సిబ్బందికి ఈ సందర్భంగా పథకాలు ప్రదానం చేశారు. వీరిలో రిటైర్డ్ రోడ్ సేఫ్టీ వింగ్ డిసిపి ఎల్.సి. నాయక్, ఎస్ఐ షేక్ అబ్దుల్లా, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, ఏఎస్ఐ పి. సత్యనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోన్ డిసిపి సి. హెచ్. శ్రీనివాస్, కూకట్‌పల్లి డిసిపి రితిరాజ్, అడ్మిన్ విభాగం డిసిపి టి. అన్నపూర్ణ, క్రైమ్స్ విభాగం డిసిపి ముత్యంరెడ్డి, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ విభాగం డిసిపి సృజన కరణం తదితర డిసిపిలు, చీఫ్ అడ్మిన్ ఆఫీసర్ గీత, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, ఇన్స్పెక్టర్లు, మినిస్టీరియల్ స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రేటర్ ఎన్నికలకు పద్మశాలీల సన్నాహాలు

## కాటేదాన్, మైలార్ దేవ్ పల్లిలో పోటీకి నిర్ణయం

**రాజేంద్రనగర్, జనవరి 26 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో పద్మశాలి సామాజిక వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం సాధించేందుకు ఐక్యతతో ముందుకు వెళ్లాలని పద్మశాలి సంఘాలు నిర్ణయించాయి. రెండు దశాబ్దాలుగా కోల్పోయిన ప్రజా ప్రాతినిధ్యాన్ని తిరిగి సాధించాలనే లక్ష్యంతో పద్మశాలిపురంలోని మార్కండేయ భవన్ లో మైలార్ దేవ్ పల్లి, కాటేదాన్ డివిజన్లకు చెందిన పద్మశాలి నాయకుల రాజకీయ చైతన్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాటేదాన్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ల నుంచి పద్మశాలి అభ్యర్థులు తప్పనిసరిగా పోటీ చేయాలని, అధికార--ప్రతిపక్ష పార్టీలన్నీ పద్మశాలిలకు టికెట్లు ఇవ్వాల్సిందేనని తీర్మానించారు. ఏ పార్టీ టికెట్ ఇచ్చినా తమ సామాజిక వర్గ ఓటు శక్తితో గెలిపిస్తామని నేతలు స్పష్టం చేశారు. టికెట్లు ఇవ్వని పక్షంలో స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగేందుకు సిద్ధమని హెచ్చరించారు. కాటేదాన్ డివిజన్ నుంచి బీఆర్ఎస్ పార్టీ టికెట్ రాకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని కొంపల్లి జగదీష్ ప్రకటించారు. ఇప్పటి వరకు ఇతరులను గెలిపించామని, ఇకపై తామే గెలిచి సత్తా చాటుతామని నేతలు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పద్మశాలి పెద్దలు మసున వెంకటేష్, ఉస్కెమూరి నిరంజన్, మునగపాటి వెంకటేశ్, సంకూరి జయప్రకాష్, గంజి వెంకటేష్, బొల్ల శ్రీనివాస్, పులిజాల వివేకానంద, ఏర్వ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే యువనాయకులు, ప్రతినిధులు బొల్ల నరేందర్, పెగుడ సూర్యకిరణ్, ఆడెపు తిరుమలేష్, గద్దె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పుడమి పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం, జనవరి 26(జనంసాక్షి) :** ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలోని పుడమి పాఠశాలలో 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సుంకం రాజు.స్కూల్ ఇంచార్జ్ హనుమండ్ల నవీన్ కుమార్.పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బాలం పవన్ కుమార్ జనరల్ సెక్రటరీ హనుమండ్ల రాము మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు



## జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్న ఏపీవో

**తలకొండపల్లి జనవరి 26(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం శాఖలో విశేష సేవలందించిన తలకొండపల్లి ఏపీఓ కృష్ణయ్య కు ప్రభుత్వ ప్రశంసా పత్రం పురస్కారంతో గౌరవం దక్కించుకున్నారు. సోమవారం కొంగరకాలాన్ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతులు మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీవో కృష్ణయ్య మాట్లాడుతూ.. ఈ పురస్కార గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ఉపాధి హామీ శాఖలో వృత్తిపరమైన నైపుణ్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించు కుంటూ సామాన్య ప్రజలకు చేరువగా ఉండి ఉన్నతమైన సేవలను అందిస్తానని తెలిపారు.

# హిమాయత్‌నగర్ శాలివాహన సంఘంలో ఘనంగా గణతంత్ర వేడుకలు





మొయినాబాద్, జనవరి 26: మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్‌నగర్ శాలివాహన సంఘం అధ్యక్షుడు కుమ్మరి వినోద్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇటీవలే శాలివాహన సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కుమ్మరి వినోద్ సోమవారం సంఘం సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అనంతరం సంఘం సభ్యులందరికీ స్వీట్లు పంచి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శాలివాహన సంఘం అధ్యక్షుడు కుమ్మరి వినోద్.. సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, సమాజంలో ఐక్యత, బలాన్ని పెంపొందిస్తానని, రాజకీయంగా సరైన గుర్తింపు తెచ్చిపెట్టేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం ఉపాధ్యక్షుడు కుమ్మరి శివకుమార్, మాజీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సంఘం పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మొయినాబాద్ మండల, మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో కూడా గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్, ఎంపీడీవో సంధ్య, తహసీల్దార్ గౌతమ్ కుమార్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు. బాకారం జాగీర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి, పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రామసభలో తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని సర్పంచ్ తెలిపారు.

### దేశ భవిష్యత్తును క్రమశిక్షణ కార్యాచరణతో

# నిర్మించుకునేలా ముందుకు సాగాలి

**ప్రభుత్వ చీఫ్ విప్ డా.పట్నం మహేందర్ రెడ్డి**



**చేవెళ్ల,జనవరి 26 (జనంసాక్షి) :** దేశ భవిష్యత్తును క్రమశిక్షణతో కార్యాచరణతో నిర్మించుకునేలా ముందుకు సాగాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్, వైద్య కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో నిర్మించిన భారత రాజ్యాంగ సూత్రాలు లక్ష్యాలను జాతీయ నాయకులు కలలుగన్న విధంగా అమలు పరచుకొని ప్రపంచంలోనే భారతదేశాన్ని అద్భుతమైన శక్తిగా తీర్చిదిద్దుకుందాం అని అన్నారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి వారి కలలను సకారం చేస్తూ యువత తమ భవిష్యత్తును, దేశ భవిష్యత్తును నిర్మించుకునేలా క్రమశిక్షణతో, కార్యాచరణతో ముందుకు సాగాలి. రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో అలాగే అనారోగ్యంతో వస్తున్న నిరుపేదలకు చేవెళ్లలోని మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ లో వైద్యులు చేస్తున్న సేవలు అభినందనీయంగా ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ జోయారాణీ, అకాడమిక్ డైరెక్టర్ గౌరీ, మెడికల్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరరావు, ఏజీఎం రవివర్మ, వినోద్ రెడ్డి, మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,రఘువీర్ రెడ్డి, కేసారం ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, మాజీ ఎంపి టీసీ రాములు, మొయినాబాద్ నేతలు మహేందర్ రెడ్డి, కంజర్ల ప్రకాష్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మల్లప్ప గుట్ట మల్లికార్జున స్వామికి తహసిల్దార్ ప్రత్యేక పూజలు

**తలకొండపల్లి జనవరి 26(జనంసాక్షి):** తలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామ సమీపంలో ఎత్తైన కొండలపై వెలసిన శ్రీ మల్లప్పగుట్ట మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం తలకొండపల్లి తహసిల్దార్ రమేష్,డిప్యూటీ తహసిల్దార్ సంతోష్,మరియు వారి కార్యాలయ సిబ్బంది శివునికి అభిషేకం కార్యక్రమాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా చెన్నారం సర్పంచ్ రజిత రాజు తాహసిల్దార్,డిప్యూటీ తహసీల్దారుల,ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి విశ్వేశ్వర శర్మ,చెన్నారం వార్డు సభ్యులు కోగురు బుచ్చిరెడ్డి,నాయకులు కోగురు మల్లారెడ్డి, అశోక్, చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్లూర్ ఎస్బిఐ బ్యాంక్ ఎదుట ఎగరని జాతీయ జెండా



**మర్పల్లి జనవరి 26 (జనం సాక్షి)** పట్లూర్ గ్రామంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేయక పోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. దేశ గౌరవాన్ని చాటే ముఖ్యమైన జాతీయ పండుగ రోజున కూడా బ్యాంకు అధికారులు కనీస బాధ్యతను నిర్వర్తించకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న ఎస్బీఐ బ్యాంకు ప్రతి జాతీయ పండుగను గౌరవంతో నిర్వహించాల్సిన బాధ్యత కలిగి ఉండగా, అధికారులు చూపిన ఈ నిర్లక్ష్యం దేశభక్తి భావాలకు విరుద్ధంగా ఉందని పలువురు పేర్కొన్నారు. పట్లూర్ గ్రామంలో పాఠశా లలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సంస్థలు జెండా ఎగరవేసి గణ తంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నప్పటికీ, బ్యాంకులో మాత్రం జాతీయ జెండా కనిపి ంచలేదు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన ఆదేశాలు జారీ చేయాలని వారు కోరుతున్నారు.



## ఆర్ఎస్కే సేవలు మరింత విస్తృతం చేస్తాం

**ఆర్ఎస్కే చైర్మన్ రొంపల్లి సంతోష్ కుమార్**

తాండూరు జనవరి 26(జనంసాక్షి) గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆర్ ఎస్కే ఫౌండేషన్ అద్వర్యంలో బషీరాబాద్ మండలం దామార్చెడ్ గ్రామంలో ప్రాథ మిక పాఠశాలలో, చైర్మన్ రొంపల్లి సంతోష్ కుమార్ చేతుల మీదుగా వంట శాల గది ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పాఠశాలలో నిర్వహించిన చిన్నారుల నృత్యలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భారతి శ్రీనివాస్ రెడ్డి, శంకర్ స్వామి, పాఠశాల ప్రిన్సిపాల్, ఆర్.ఎస్.కే ఫౌండేషన్ సభ్యులు సోము, రఘు, సత్య, నరేందర్ పాల్గొన్నారు.

## శిక్ష ఉన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు, ట్రై సైకిళ్లు పంపిణీ

- ఈనెల 28న తలకొండపల్లి దేవకి గార్డెన్లో కార్యక్రమ ఏర్పాట్లు
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



**తలకొండపల్లి జనవరి 26(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలోని ఈనెల 28న ఉదయం 11 గంటలకు దేవకీ గార్డెన్లో శిక్ష మరియు ఉన్నతి,చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కుట్టు మిషన్లు,కూరగాయల తోపుడు బండ్లు,వికలాంగుల కోసం ట్రైసైకిండ్ల పంపిణీ కార్యక్రమానికి కల్వకుర్తి అచ్చంపేట ఎమ్మెల్యేలతో పాటు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర.సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 28 నిర్వహించే కార్యక్రమానికి హాజరుకావాలని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎర్ర.శ్రీనివాసరెడ్డి,ఫౌండేషన్ సెక్రటరీ చీపునుంతల మాజీ సర్పంచ్ బండి.రఘుపతి ఆహ్వాన పత్రికను అందజేశారు.మండలంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫౌండేషన్ సభ్యులు కోరుతున్నారు.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఆమనగల్ ఎంఆర్ఎఫ్ షోరూమ్ యాజమాన్యులు ఏమిరెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు.



### జిల్లాస్థాయిలో ప్రశంసా పత్రం అందుకున్న

# మోమిన్ పేట ఎస్సై అరవింద్

**మోమిన్ పేట జనవరి 26 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 29 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గార్ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ గౌరవాన్ని అందుకున్న వారిలో ధారూర్ సర్కిల్ సి.ఐ.సిహెచ్. రఘురాములు మోమిన్పేట్ ఎస్.ఐ. ఎం. అరవింద్ ప్రముఖంగా ఉన్నారు. డి.పి.ఓ. కార్యాలయం నుండి సీనియర్ అసిస్టెంట్ మొహమ్మద్ అయూబ్ఎం. సాయి ప్రసాద్లి మరియు ఐటీ సెల్ నుండిఎం. కేశవులుతమ సేవలకి గుర్తింపు పొందారు. జిల్లాలోని వివిధ ప్రత్యేకలక్ విభాగాల నుండిజి. కృష్ణఎస్. ప్రమీలమరియుకె. మీటి. రామకృష్ణ క్లూస్ టీమ్), ఎం. పార్వతీశంలిశ్రీ మరియు పి. చంద్ర శేఖర్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సామాజిక సేవలో భాగంగా భరోసా కేంద్రం సపోర్ట్ పర్సన్ జి. హెప్జిబా టాస్క్ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ వి. రమేష్ కూడా ఈ జాబితాలో నిలిచారు. వివిధ పోలీస్ స్టేషన్లలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించిన కానిస్టేబుళ్లు మరియు హెడ్ కానిస్టేబుళ్లలో జమీల్ (చెంగోముల్),రమేష్ వర్మ కొడంగల ఎస్. గోపాల్ మరియుఎండి. జహంగీర్ పాషా పరిగిబలరామ్ మోమిన్పేట్ నర్సిములు వికారాబాద్ నరేష్ ధారూర్ జయవర్ధనజె. సాయికృష్ణ యాదవ్ తాండూర్ అశోక్ కుమార్లికరంకోట్ ఎం. శ్రీనివాస్యాలాల మరియు కె. నాగేంద్రలి బషీరాబాద్జిల్లా అధికారుల నుండి పురస్కారాలు అందుకున్నారు. వీరితో పాటు డి.ఏ.ఆర్. హెడ్ క్వార్టర్స్లలో విధులు నిర్వర్తిస్తున్న ఆర్. వెంకటయ్యశేఖర్ జగ్గమ్మ మరియు. సత్యనారాయణకూడా. ఉత్తమ పనితీరు కనబర్చిన వారిలో ఉన్నారు.

## రాజ్యాంగ విలువలను పాటిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడాలి

- కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్




**తాండూరు జనవరి 26(జనంసాక్షి) :** రాజ్యాంగ విలువలను పాటిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో ని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ లో భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత మరియు ప్రజాస్వామ్య విలువలను హైలైట్ చేస్తూ ఎంతో గర్వంగా, క్రమశిక్షణతో మరియు దేశభక్తి స్ఫూర్తితో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్య క్రమం లాంఛనప్రాయ పరిచయంతో ప్రారంభమైంది. పాఠశాల యాజమాన్యం, నాయకులు హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖులను నేవీ విద్యార్థులు గౌరవప్రదంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ నాయకత్వం, బాధ్యత మరియు క్రమశిక్షణకు ప్రతీకగా నేవీ విద్యార్థులచే బ్యాడ్జల ప్రదర్శన జరిగిందన్నారు. జాతికి ఎనలేని సేవలందించిన మహాత్మాగాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను గుర్తు చేశారు.

విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలన్నారు. అదేవిధంగా మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు టీచర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా

# మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అభివృద్ధిలో ముందంజ





- ప్రజల భాగస్వామ్యంతో వికసిత జిల్లా లక్ష్యం
- కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పిలుపు

**మేడ్చల్-మల్కాజిగిరి, జనవరి 26 (జనం సాక్షి) :** దేశ స్వాతంత్ర్య ఫలితాలను ప్రజల జీవితాల్లో స్పష్టంగా కనిపించేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, ప్రజల సమన్వయం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి స్పష్టం చేశారు. శామీర్‌పేట్‌లోని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. మల్కాజిగిరి డీసీపీ సి.హెచ్. శ్రీధర్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్వో హరిప్రియ తదితర వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. గత ఏడాది కాలంలో జిల్లా వ్యాప్తంగా అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను కలెక్టర్ తన ప్రసంగంలో వెల్లడించారు. విద్య, వైద్యం, త్రాగునీరు, రహదారులు, పరిశ్రమలు, ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల సంఖ్య పెంపు, వైద్య సేవల విస్తరణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. ఆసుపత్రుల్లో మౌలిక వసతులు మెరుగుపర చడంతో పాటు, ప్రత్యేక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చా మని చెప్పారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమా నికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూల



వాతావరణం కల్పించడంతో ఉపాధి అవకాశాలు పెరిగాయని, యువత నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ తెలిపారు. స్టార్టప్‌లు, స్వయం ఉపాధి పథకాల ద్వారా యువత ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని చెప్పారు. వేడుకల్లో జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. దేశభక్తిని ప్రతిబింబించే నృత్యాలు, గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వ సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. “వికసిత తెలంగాణ -వికసిత భారతదేశం” లక్ష్య సాధనలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీలక పాత్ర పోషిస్తుందని, రాబోయే రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి సాధిస్తామని కలెక్టర్ మను చౌదరి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే వికసిత జిల్లా లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు.







## టేకులపల్లి గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**మోమిన్ పేట జనవరి 26 (జనం సాక్షి) :** టేకులపల్లి గ్రామ విభిన్న ప్రతిభా వంతులు రిపబ్లిక్ డే దినోత్సవాన్ని నూతన గ్రామ సర్పంచ్ బండ విష్ణు వర్ధన్ రెడ్డి సమక్షంలో గౌరవఅధ్యక్షులు మురళీధర్ రావు వికలాంగుల సమాఖ్య అధ్యక్షుడు కనకారావు కోశాధికారి రవీందర్ రెడ్డి సహాయ కార్యదర్శి గడ్డమీది నరసింహులు ఉపాధ్యక్షులు అక్బర్ సలహాదారులు కమ్మర్ నారాయణ కమ్మరి మహేందర్ వికలాంగులకు అన్ని పార్టీల మద్దతుతో జెండా 77వ రిపబ్లిక్ డే ను ఎక్కడ జరుపని విధంగా చంద్రబాబు నాయుడు పీరియడ్ సంది ఇప్పటికి కూడా టేకులపల్లిగ్రామంలో రిపబ్లిక్ డే ను ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు ఈ వికలాంగులు జరుపుకోవడం దానికి గ్రామ పెద్దలు సహకరించడం చాలా గర్వకారణంగా చెప్పుకోవచ్చు ఇట్టి విషయం పత్రికా విలేకరులు వికలాంగులపై దయవుంచి స్టేట్మెంట్ ఇవ్వగలరని పత్రిక విలేకరులను మరి ప్రార్థిస్తున్నాం

## భారత దేశ పౌరులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలి



**చేవెళ్ల, జనవరి 26 (జనంసాక్షి) :** భారత దేశ పౌరులందరూ రా జ్యాంగాన్ని గౌరవించాలని, ప్రతి ఒక్కరూ గాంధీ చూపిన మార్గంలో నడవాలని ఎమ్మెల్యే కాలే యాద య్య అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే కాలే యాదయ్య జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... ఎంతో మంది స్వాతంత్ర సమరయోధుల కృషి ఫలితంగానే మనకు స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. భారత దేశ పౌరులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడవాలని, మనం చేసే ప్రతి పనిలో భారత జాతి మనుగడకు దేశ భక్తి అవసరమన్నారు. చేవెళ్ల నియోజకవర్గ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండారి శైలజఆగి రెడ్డి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సమతా వెంకట్ రెడ్డి, చేవెళ్ల డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఎస్సైలు వనం శిరీష తేజస్విని బేగరి శిరీష చేవెళ్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్న వయసులోనే జాతీయ స్థాయికి చేరిన శ్రీలక్ష్మికి ఘన సన్మానం

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అభినందన
- అక్షర హైస్కూల్ విద్యార్థిని ఖో-ఖోలో రాణించింది
- పిటి రవీందర్ రెడ్డి సేవలకు ప్రత్యేక ప్రశంసలు

తాండూరు, జనవరి 26: 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అక్షర హైస్కూల్ విద్యార్థిని కె. శ్రీలక్ష్మికి ఘన సన్మానం అందజేశారు. జాతీయ స్థాయి ఖో-ఖో (అండర్-14) పోటీల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతినిధ్యం వహించి అద్భుత ప్రతిభ చూపిన శ్రీలక్ష్మికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శాలువా, మెమెంటోతో సత్కరించారు. చిన్న వయసులోనే జాతీయ స్థాయికి చేరుకోవడం ఎంతో గర్వకారణమని, ఆమె విజయం పాఠశాలకే కాకుండా తాండూరు ప్రాంతానికి, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తెచ్చిపెట్టిందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపు-ఓటములు సహజమేనని, నిరంతర సాధన, క్రమశిక్షణతో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం అక్షర హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీలక్ష్మితో పాటు ఆమె ప్రతిభ వెనుక కీలక పాత్ర పోషించిన పాఠశాల పీటీ రవీందర్ రెడ్డి, పీఈటీ ఆర్. గోపాల్‌లను కూడా ఘనంగా సన్మానించారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలాన్ని పెంపొందిస్తున్న వారి సేవలను అందరూ ప్రశంసించారు.

లయన్స్ క్లబ్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్, బచ్‌పన్ ఛారిటబుల్ ట్రస్ట్, ట్రాస్మా స్టేట్ బాడీ, ట్రాస్మా జిల్లా బాడీ, ట్రాస్మా తాండూరు



యూనిట్, ఫ్రెండ్స్ గ్రూప్, రాథోడ్ యువసేన, క్రిస్టియన్ మెథడిస్ట్ చర్చ్ సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరందరూ విద్యార్థిని పూలమాలలు, శాలువాలతో సన్మానించి భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందిస్తూ చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్న అక్షర స్కూల్ యాజమాన్యం, ప్రిన్సిపాల్ ఎం.వి.ఎన్. మోహన్ కృష్ణ, ఎండి యూనస్, సి. ప్రవీణ్ కుమార్, పి. రవీందర్ రెడ్డి, శోభారాణి, శ్రీకాంత్ తదితర ఉపాధ్యాయ బృందాన్ని అందరూ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి విజయాలు విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అక్షర స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## ప్రగతినగర్ ఆర్ఎస్ఎస్ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నిజాంపేట్ జనవరి 26 (జనంసాక్షి) :** ప్రగతినగర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రగతి నగర్ లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఏనుగుబొమ్మల చౌరాస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, భరతమాత పూజ నిర్వహించి, వందేమాతరం గేయాన్ని ఆలపించి తదనంతరం మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు గణతంత్ర దినోత్సవం గురించి, వందేమాతరం గేయం గురించి ఆర్ఎస్ఎస్ చేపట్టిన ‘పంచ పరివర్తన్’ కార్యక్రమం గురించి వివరించారు.

ప్రగతినగర్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో డాక్టర్ ఎమ్ఆర్ఎస్ రాజు, ప్రొఫెసర్ చంద్రమౌళి, రామారావు, రచ్చ చక్రధర్, సత్య కాటేపల్లి, రామకిశోర్, గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, బండి చంద్రశేఖర్, నాగేశ్వర రావు, విశ్వనాథ్, కెఎస్ ప్రకాశ్, శ్రీనివాస రావు, రంగనాథ్, ఎమ్ విష్ణు, ధారవత్ బాలాజీ నాయక్, కల్యాణి, సుధాకర్, అంకయ్య, వెంకట్, వంశీవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో మొదటి స్థానం సాధించాలి

### వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి

బొంరాస్ పేట, జనవరి 26 (జనం సాక్షి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు బాగా చదువుకొని జిల్లాలోనే మొదటి స్థానం సాధించాలన్నారు.అంతకుముందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిలాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రోజా రాణి,తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పద్మావతి,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్ తదితరులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.స్థానిక సర్పంచ్ వీరేశలింగం గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో వచ్చిన విద్యార్థులకు రూ.4,000,రెండవ స్థానంలో వచ్చిన విద్యార్థులకు రూ.2,000 అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.అటు దుద్యాల మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మాజోతిబాపులే బిసి బాలుర గురుకుల పాఠశాలకు

# సీలింగ్ ఫ్యాన్‌లు 16పంపిణీ

- తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప.



**తాండూరు జనవరి 26(జనంసాక్షి)** రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఉక్క పోతనుంచి ఉపశమనం పొందేందుకు తాండూర్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో మహాత్మాజోతిబాపులే బిసి బాలుర గురుకుల పాఠశాలకు సుమారు16 సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. సోమవారం పట్టణ సమీపంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి బాలుర గురుకుల పాఠశాలకు ఫ్యాన్ లను అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప మాట్లాడుతూ రానున్న వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు ఉక్కపోత నుంచి ఉపశమనం కలుగుతుందని బావించి అందజేశామన్నారు.ప్రిన్సిపల్ నరేష్ విజ్ఞప్తి మేరకు గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా విద్యార్థులకు బిసి బాలుర పాఠశాలకు 16 సీలింగ్ ఫ్యాన్స్ లను లయన్ వి. రంగారావు విరాళంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. రానున్న వేసవి కాలాన్ని, విద్యార్థులకి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఫ్యాన్లు అందజేసినట్లు వివరించారు. మరో వైపు గురుకుల పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు అందజేసినందుకు పాఠశాల యాజమాన్యం, తాండూర్ లయన్స్ క్లబ్ కు ధన్యవాదములు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సల్ల దామోదర్,ఓం ప్రకాష్ సోమాని, ఆర్ డి సోని, కల్వ రవి శంకర్, పసారం బస్వరాజ్, వై గోపాల్ కృష్ణ,భోజి రెడ్డి, గూలి శివకుమార్,ధనుంజయ, వై.బసనప్ప, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ ,ఏటీపీ సురేష్,డిప్యూటీ వార్డెన్ కృష్ణ, ఉపాధ్యాయులు అశోక్,కార్తీక్, చంద్రశేఖర్, షరీఫ్, ఫర్జానా, ఉస్మాన్, రాఘవేందర్, ప్రేమ స్వరూప,మహేష్, శిరీష, స్వప్న, సంధ్య, గీత రాణి, అంబినాథ్, పీ.డీ రమేష్,తోపాటు విద్యార్థులు ఉన్నారు.



# ఏర్పుమళ్ళలో ఎగిరిన మువ్వన్నెల జెండా

### నూతన పాలకవర్గాన్ని సన్మానించిన ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి

**బొంరాస్ పేట, జనవరి 26( జనం సాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ బందెయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు గౌసియా బేగం, సుజాత, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి పతాకావిష్కరణ నిర్వహించారు.అనంతరం పాఠశాల ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ నూతన పాలకవర్గాన్ని ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి,ఉపాధ్యాయులు శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,మాజీ సర్పంచ్ అంజిల్ రెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్,ఉప సర్పంచ్ తిరుపతయ్య,వార్డు సభ్యులు సువర్ణ, లక్ష్మి, ఆశమ్మ, వెంకటయ్య, ఈశ్వరయ్య, శ్రీనివాస్, సునీత నర్సింలు, దేవమ్మ, ఉపాధ్యాయులు సర్దార్, ప్రశాంత్, జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీస్ అధికారిగా అవార్డు అందుకున్న శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్



**శామీర్ పేట్, జనవరి 26(జనం సాక్షి)** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెద్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన అధికారిక వేడుకల్లో, షామీర్‌పేట్ పోలీస్ స్టేషన్, మల్కాజిగిరి కమిషనరేట్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. శ్రీనాథ్ కి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ ఆఫీసర్ అవార్డు అంద జేశారు. ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, చట్ట అమలులో అంకితభావంతో విధులు నిర్వహించినందుకు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనాథ్ నాయకత్వంలో షామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ అన్ని విభాగాల్లో మెరుగైన పనితీరుతో ముందంజలో నిలిచింది. ఇంతకుముం దు ఆయన సమర్థవంత మైన నాయకత్వంలో షామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ దేశవ్యాప్తంగా 7వ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో గుర్తింపు పొందడం విశేషం. ఇది ఆయన కఠినమైన పర్యవేక్షణ, సిబ్బందిపై నిరంతర మానిటరింగ్, ప్రజలతో స్నేహ పూర్వక పోలీసింగ్‌ను అమలు చేయడం వల్ల సాధ్యమైంది. ఫీల్డ్ స్థాయిలో స్వయంగా పర్యవేక్షణ చేస్తూ, సిబ్బందిని సమన్వయంతో నడిపించడం, ప్రజా సమస్యలకు తక్షణ స్పందన ఇవ్వడం, నేరాల నివారణలో సమిష్టి కృషిని ప్రోత్సహించడం ఆయన ప్రత్యేకతగా అధికారులు పేర్కొన్నారు. ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనాథ్ కి లభించిన ఈ అవార్డు షామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కృషికి దక్కిన గౌరవంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.



## విద్యుత్ ఉద్యోగుల పోరుబాట

**సిటీబ్యూరో, జనవరి 26:** దక్షిణ డిస్కంలో జరుగుతున్న బదిలీల వ్యవహారాన్ని నిరసిస్తూ విద్యుత్ ఉద్యోగులకు సంబంధించి 21 యూనియన్లతో కూడిన రెండు జేఏసీలు పోరుబాట పట్టాయి. సుమారు ఆరువేల మంది ఉద్యోగులు ఆందోళనకు దిగడానికి సిద్ధమయ్యారు. సమయం కాని సమయంలో యాజమాన్యం అనాలోచిత నిర్ణయాలతో ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో డిస్కంలో పనిచేస్తున్న చిన్నాచితకా పెద్దా ఉద్యోగులంతా నిరసనగళం విప్పుతున్నారు. డిస్కంలో ట్రాన్స్‌ఫర్లకు సంబంధించి ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్లు ఇచ్చి ఉద్యోగులను దరఖాస్తు చేసుకోమని చెబుతూ యాజమాన్యం మార్గదర్శకాలు విడుదల చేసింది. 28న ఈ దరఖాస్తులను పరిశీలించి 29న ట్రాన్స్‌ఫర్లు ఇస్తామని, వెంటనే తమ పోస్టింగ్ ప్రాంతాల్లో జాయిన్ అవాలంటూ ఆ మార్గదర్శకాల్లో డిస్కం యాజమాన్యం పేర్కొంది. అయితే అసలు ట్రాన్స్‌ఫర్లు జరగాల్సిన సమయం ఇది కాదని, గత విధానాలకు భిన్నంగా టీజీఎస్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులు తీసుకుంటున్న నిర్ణయాలు ఉద్యోగులకు శాపంగా మారాయని యూనియన్లు మండిపడుతున్నాయి. గతంలో ఉన్న విధానాలను సైతం డిస్కం యాజమాన్యం మార్చడం చర్చనీయాంశంగా మారింది. ఉద్యోగసంఘాలు- యూనియన్లతో చర్చించిన అనంతరమే బదిలీల మార్గదర్శకాలను ఖరారు చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీపీఈజేఏసీ), టీఈఈజేఏసీలు ప్రభుత్వాన్ని కోరుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇచ్చాయి. గతంలో ఎన్నడూ లేనట్లుగా నిబంధనలు విధిస్తున్నారని, సాధారణ బదిలీలు ఎప్పుడైనా మే, జూన్‌లలో జరుగుతాయని, కానీ జనవరిలో చేయడమనేది కేవలం కొంతమంది వ్యక్తుల స్వార్థపూరిత ప్రయోజనాల కోసమేననే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బదిలీల మార్గదర్శకాల్లో బదిలీ నిషేధ సమయంలో క్రమశిక్షణ లేదా విజిలెన్స్ కారణాల వల్ల తప్ప ఎటువంటి బదిలీ ఉత్తర్వులు జారీ చేయబడవని పేర్కొన్నప్పటికీ మరి గత ఏడాది నవంబర్‌లో జరిగిన బదిలీలు ఏ ప్రాతిపదికన చేశారని విద్యుత్ ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.



## జాతీయ జెండాను ఆవిష్కరించిన తప్పెట్ల నరేందర్ గౌడ్

**శామీర్ పేట, జనవరి 26(జనం సాక్షి) :** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ లోని 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బీజేపీ అధ్యక్షులు తప్పెట్ల నరేందర్ గౌడ్ బిజెపి పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదు మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, రాజ్యాంగ విలువలను కాపాడటం, సుసంపన్నమైన మన వైవిధ్యంలో ఐక్యతను సాధించాలనే మన గురుతర బాధ్యతను గుర్తు చేసే పవిత్ర దినం. ఇది భారత ఆత్మను ప్రతిబింబించే జాతీయ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ గారికి నివాళి అర్పించి, నగరంలో రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న సంచార జాతుల కుటుంబాలను గుర్తించి వారికి స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహారం అందించారు. దేశాభివృద్ధికి విద్యే ప్రధాన పునాది అన్న భావనతో, సంచార జాతుల కుటుంబాల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి విద్య ప్రాముఖ్యతపై అవగాహన కలిపిస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలోని ప్రతి పౌరుడికి ఆహారం, వైద్యం, చదువు అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని పాల్గొన్నారు.

## ప్రజల చైతన్యవంతులై ముందుకు సాగాలి

### మియాపూర్ సర్కిల్ డిసి



**శేరిలింగంపల్లి, జనవరి 26 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సర్కిల్ పరిధి ఆయా డివిజన్ల కార్పొరేటర్లు జాతీయ పతాకావిష్కరణోత్సవ కార్యక్రమానికి హాజరై వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ జాతీయ పతాకావిష్కరణ గావించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి భారతీయుడు దేశభక్తిని కలిగి ఉండి చైతన్యవంతమైన ఆలోచనతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని, దేశ కీర్తిని ప్రపంచ పటంపై ఇనుమడింప చేయాల్సిన బాధ్యతను ఆమె గుర్తుచేశారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను అవుపోసన పట్టి భారతరత్న బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దదని, నేడు ప్రపంచ పటంపై సగర్వంగా భారతదేశం తలెత్తుకుంటుందంటే అది ఆయన చలవేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ తదితర విభాగాల అధికారులు, ఆయా ప్రాంతాల నాయకులు, కాలనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహానగరంలో 293వ అన్నదానం





**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు ఒక్కపూటైనా ఆహారం అందించాలనే లక్ష్యంతో హైదరాబాద్ నగరంలో రోడ్ల పక్కన, ఫుట్పాత్ల మీద జీవనం సాగిస్తున్న ఆనాథలు, నిరాశ్రయులను గుర్తించి స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 293వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సేవా సభ్యులు సందీప్, శుభం తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలో..
# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి, జనవరి 26 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి జోన్ కార్యాలయం ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడే నేతృత్వంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు శేరిలింగంపల్లి జోన్ పరిధి నుండి ప్రజా ప్రతినిధులు, సామాజికవేత్తలు, ఇతర వర్గాల ప్రతినిధులు భారీగా హాజరై వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన భోర్ఖడే ఆహుతులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి ప్రసంగించారు. 1947 లో భారతావనికి స్వాతంత్రం సిద్ధించిన పిదప పరిపాలన సౌలభ్యానికై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పర్యవేక్షణలో ప్రపంచంలోనే అతి పెద్దదైన ప్రజాస్వామ్య భారత రాజ్యాంగాన్ని నిర్మించుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా ఒక గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేసి అధికారికంగా అమలు చేసుకున్న జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని శేరిలింగంపల్లి జోన్ పరిధిలో వీధి వీధి, వాడ వాడ, బస్తీ బస్తీ, ఆయా కాలనీలు, ప్రభుత్వ కార్యాలయాలు ఘనంగా నిర్వహించుకోవడం శుభపరిణామమని, ప్రతి ఒక్కరూ దేశ ప్రగతికి తమ వంతు బాధ్యతను గుర్తు ఎరిగి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ప్రధాన అధికారులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సైబరాబాద్ సిపి కార్యాలయంలో..
# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి, జనవరి 26 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ బాస్ డాక్టర్ ఎం. రమేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పలువురు స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోలీస్ పరేడ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని పోలీసు అధికారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన పోలీస్ అధికారులు సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. దాదాపు 300 సంవత్సరాల సుదీర్ఘ బ్రిటిష్ పాలన దాష్టీకాన్ని నాటి జాతీయ నాయకులు, యోధులు ఎందరో ఆత్మబలి దానాలు సమర్పించి దేశానికి స్వాతంత్రాన్ని సిద్ధింప చేయడం జరిగిందని వివరించారు. స్వాతంత్ర్యానంతరం దేశ పరిపాలన సౌలభ్యం కోసం నాటి మేధావులంతా ఆలోచిస్తున్న తరుణంలో 1949 నవంబర్ 26వ తేదీన భారతదేశ రాజ్యాంగం తుది రూపం దిద్దుకొని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఆవిష్కృతమై 1950 జనవరి 26వ తేదీన సగర్వంగా త్రివర్ణ ప్రతాకమై రెపరెపలాడిందని అభివర్ణించారు. నేడు భారతదేశం ప్రపంచ అగ్రరాజ్యం గా దూసుకెళుతోందంటే ఆ ఘనత భారత రాజ్యాంగానిదేనని, దాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ముసాయిదా కమిటీ సభ్యులకి దక్కుతుందన్నారు. నాటి సామాజిక స్థితిగతులు, ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేస్తూ వారి త్యాగాలను మరువకుండా దేశాన్ని మరింత ముందుకు సాగాలని సిపి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా అతి ఉత్కృష్ట, ఉత్కృష్ట సేవా పథకాలలో ప్రతిభను కనబరిచిన సైబరాబాద్




పోలీస్ సిబ్బందిని సిపి రమేష్ ప్రత్యేకంగా అభినందించారు అలాగే రాష్ట్రపతి విశిష్ట సేవా పథకం పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డు పొందిన హెడ్ కానిస్టేబుల్ మర్రి వెంకట్ రెడ్డిని సిపి ప్రత్యేకంగా సన్మానించారు. అతి ఉత్కృష్ట పథకాలను సాధించిన వారిలో నలుగురు ఉన్నారని తెలియజేసిన సిపి వీరిలో రిటైర్డ్ రోడ్ సేఫ్టీ వింగ్ డిసిపి ఎల్ సి నాయక్, ఎస్ఐ షేక్ అబ్దుల్లా, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, ఏఎస్ఐ పి. సత్యనారాయణ రెడ్డి తదితరులు ఉన్నారన్నారని, సమావేశ సందర్భంగా వారికి ఈ సందర్భంగా పథకాలను ప్రదానం చేశామన్నారు. ఉత్కృష్ట పథకాలను సాధించిన వారిలో 11 మంది ఉన్నారని వారికి కూడా ఈ సందర్భంగా పథకాలను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోన్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్, కూకట్పల్లి డిసిపి రితిరాజ్, అడ్మిన్ విభాగం డిసిపి టి. అన్నపూర్ణ, క్రైమ్స్ విభాగం డిసిపి ముత్యంరెడ్డి, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ విభాగం డిసిపి సృజన కరణం, ఇతర డిసిపి లు, చీఫ్ అడ్మిన్ ఆఫీసర్ గీత, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్ లు, ఇన్స్పెక్టర్లు, మినిస్ట్రీయల్ స్టాప్, వివిధ సెక్షన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

